

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 19 నవంబర్ 2024    8 పేజీలు



# కరువు రానివ్వని ముసలమ్మ

## - రాజ ప్రకారంలా ప్రధాన తూము
## - అంతు చిక్కని దొంగ తూము



**సూర్య మోర్తాడ్**

ఎట్టి పరిస్థితులలోను మోర్తాడ్ మండల కేంద్రం లో కరువు కాటకాలు ఏర్పడకూడదని నిర్మించిన ముసలమ్మ చెరువు ఇప్పటికి సార్ధక నామదే యంగా ఆదుకుంటూనే వుంది. ఏటేట పెరుగు తున్న ఆయకట్టుకు అనుగుణంగా సాగునీటిని అందిస్తూ సాగునీటి వరప్రదా యనిగా నిలుస్తుంది. ఈ ప్రాంతంలోనే అతి పెద్ద చెరువుగా ప్రఖ్యాతిగాంచిన మోర్తాడ్ ముసలమ్మ చెరువు వందకు పైగా సంవత్సరాల చరిత్రను సొంతం చేసుకుంది. ప్రస్తుతం రిజరా వ్యయర్ లా మారి మరెన్నో గ్రామాలకు సాగునీ టిని అందిస్తూ వస్తుంది. మోర్తాడ్ లో రైతులు సాగునీటి కోసం కష్టపడ టం చూసిన ఆనాటి దేశ్ ముఖ్ కుటుంబ పెద్ద అయినా ముసలమ్మ గ్రామ శివారు లో చెరువు నిర్మాణం కోసం సంకల్పం తీసుకుంది. దాదాపు సంవత్సర కాలం పాటు కూలీలు శ్రమించి చెరు వును నిర్మించారని పెద్దలు చెపుతుంటారు. కూలి డబ్బులు చెల్లించడంతో పాటు నజ రానాగా చెరువు మధ్యలో నిలబడి నిలువు దోపిడీ ఇచ్చారట. అంటే ఒంటి నిండా బంగారు ఆభరణాలు ధరించి ముసలమ్మా చెరువు మధ్యలో నిలబడి చెరువు నిర్మాణంలో కూలీలుగా పని చేసిన వారిని తీసుకొమ్మని చెప్పిందట.



గ్రామ సౌభాగ్యం కోసం ముసలమ్మ ఈ పని చేయడంతో ఆనాటి నుండి ఈ చెరువు ను ముసలమ్మ చెరువుగానే పిలుచుకుంటారు. 125 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ చెరువు శిఖం భూమిని కలుపుకుంటే రెండు వందల ఎకరాల పైగా చెరువు విస్తీర్ణం ఉంటుంది. ఇది ఆనాడు గొలుసుకట్టు చెరువు. బషీరాబాద్ చెరువు, ఇటు దొంపాల్ చెరువు, సుంకేట గ్రామ శివారు గుట్టల నుండి అటవీ ప్రాంతంతో పాటు ఎగువ ప్రాంతంలోని వర్షం జలాలు అన్ని ఇందులోకి మళ్ళే విదంగా అద్భుత నిర్మాణం చేశారు. అంతేగాకుండా ముసలమ్మా చెరువు కు మంచి గుర్తింపు వచ్చింది. ఏతైనా కట్ట తో పాటు దాదాపు కిలోమీటర్ (మిగతా 2లో)

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి
## - అదనపు కలెక్టర్ విక్టర్



**సూర్య కామారెడ్డి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకో వాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై సమర్పించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణిలో (66) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలకు నీళ్లు...

## - అక్రమ మొరం తరలింపు.. చూసి చూడని అధికారులు

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**

సంబంధిత అధికారుల అలసత్వం, చూసి చూడని వైనం కారణంగా మొరం కాంట్రాక్టర్ల పంట పండు తోంది.మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం కొనసాగుతోంది. గుట్టలు చెట్లు పుట్టలను జెసిబి లతో తవ్వేస్తున్న సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడలేని పరిస్థితులు నెలకొన్నా యనే విమర్శలు ఉన్నాయి. ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనుమతి లేని తవ్వకాలపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టింపు లేకుండా ఉండటం, నివారణకు సహకరించాల్సిన అధికార పక్షం నాయ కులు సైతం కనిపించకుండా పోయారనే విమర్శలు ఉన్నాయి. చెట్లు, గుట్టలు, పుట్టలను సైతం తవ్వేస్తూ వ్యాపారులు లాభాలను గడిస్తున్నారు. ఆర్మూర్





ప్రాంతంలో మొరం తవ్వకాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమ మొరం రవాణా జరుగుతోంది. ఉదయం నుండి రాత్రి వరకు మొరం తరలించడం గమనించదగ్గ విషయం. రోడ్ల వెంబడి, కాలనీలలో వాహనాలు బహిరంగంగా తిరుగుతున్నాయి. దీంతో స్కూలుకు వెళ్తున్న సమయంలో ఎదురుగా వాహనాలు రావడంతో పలువురు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అదేవిధంగా ట్రాక్టర్లు, టిప్పర్లు వేగంతో వెళ్లడం వల్ల దుమ్ము, ధూళి తో పలువురు సమస్యలు ఎదుర్కొంటు న్నారు. అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి ఏర్పడినా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం (మిగతా 2లో)

## పోలీస్ అదుపులో ఉన్న వ్యక్తులు
# అమాయకుల, హంతకుల?

## - అసలు ఆవును చంపింది ఎవరు.
## - రక్తపింజరన, మానవ మృగమా!



**సూర్య,లింగంపేట్**

ఈనెల 16 న పోల్కంపేట్ గ్రామంలో ఎవరో గుర్తు తెలియను దుండగులు తన ఆవును గొడ్డలితో నరికి చంపారని ఆవు యజమాని చాకలి కాంతం పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఆవు యజమాని ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి డిఎస్పి (మిగతా 2లో)

# నిజాంసాగర్‌లో చేప పిల్లల విడుదల

## - చేప పిల్లల విత్తన ఉత్పత్తి కేంద్రానికి పూర్వవైభవం తీసుకువస్తా
## - మత్స్య కార్మికుల అభ్యున్నతికి ప్రత్యేక చొరవ
## - ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

2లో

**సూర్య, కామారెడ్డి**



# కరువు రానివ్వని ముసలమ్మ

(మొదటి పేజి తరువాయి)

మేర పొడవు కట్ట విస్తీర్ణం ఉంటుంది. ఏతైనా అలుగు తో ఒక పెద్ద రిజర్వాయర్ లాగ ఆకట్టుకునే విదంగా ఉంటుంది. ప్రస్తుతం పదిహేను వందల ఎకరాల ఆయకట్టుతో పాటు పలు గ్రామాలకు సాగునీటిని అందిస్తుంది.

### రాజప్రకారంలా ప్రధాన తూము

గ్రామంలో ప్రతీ యేటా రెండు పంటలకు నీరు అందిస్తున్న ముసలమ్మ చెరువు తూము నిర్మాణం అలనాటి నిజాం రాజుల కోట ను గుర్తుకు తెస్తుంది. 27 ఫిట్ల నీటి సామర్థ్యంగల చెరువు ప్రధాన తూము మూడు అంతరాలతో ఎత్తుగా పూర్తి రాతి కట్టడంతో నిర్మించారు. ప్రధాన కాలువ కు నీటిని మల్లించే ఈ తూము ముందటి భాగం చిన్న కోనేరులా ఏర్పాటు చేసారు. రెండు వైపులా రాతి కట్టడం, ముందు వైపున సింహ ద్వారంలా ఉంటుంది. అందులో నుండి నీటిని మల్లించే విదంగా అద్భుతంగా నిర్మించారు. ఈ రాతి కట్టడం చేస్తే చూపరులను కట్టి పడేస్తుంది.

### అంతు చిక్కని దొంగ తూము

చెరువు నిర్మాణం సమయంలో నిర్మాణ ప్రధాత ముసలమ్మ ముందు చూపుగా చెరువు కు ఏర్పాటు చేసిన దొంగ తూము ఇప్పటికి అంతుచిక్కని రహస్యమే. వేసవిలో పశువుల దాహర్తి తీర్చేందుకు ముసలమ్మ సొంత ఆలోచనతో చెరువు కు దొంగ తూము ను ఏర్పాటు చేయించింది. ఇప్పటికి ఆ తూము గుండ కొద్దిపాటి నీరు కాలువ లోకి మల్లుతూనే ఉంటుంది. ఈ రహస్యం కనుక్కోవడానికి చాలా మంది నిపుణులు ప్రయత్నాలు చేసిన విఫలమే చెందారు. చెరువులో నీటి మట్టం తగ్గిన సమయంలో నీరు బయటకు వచ్చే ప్రాంతంలో మంట పెట్టి పొగ ఎక్కడ నుండి బయటకు వస్తుందో అని గమనించిన ఫలితం దక్కలేదు. చెరువు నుండి నీటి వృధా జరుగుతుందని, దానిని ఆపాలానే లక్ష్యంతో ఆనాడు నిర్మించిన ప్రధాన తూమును తొలగించి పునర్నిర్మాణం పనులు చేపట్టాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆలా చేపట్టే పనులను గ్రామ ప్రజలు వ్యతిరేకించడం తో పనులను నిలిపివేశారు. ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యం ఈనాటి నిపుణులకు పెద్ద సవాల్ గా మారింది. ఇప్పటికి దొంగతూం ను కనుగొనడం ఎవ్వరికి సాధ్యం కాలేదు. దింతో దొంగ తూం ను మూసివేయాలనే ఆలోచనను మానుకొన్నారు.

### హన్మంతరెడ్డి ఎత్తిపోతల రెండవ రిజర్వాయర్

కాగ ముసలమ్మ చెరువు ఇప్పుడు మోర్తాడ్, కమ్మర్ పల్లి మండలాలలోని పన్నెండు వేల ఎకరాల పంట భూములకు నీరు అందించే చౌట్పల్లి హన్మంతరెడ్డి ఎత్తిపోతల పథకం లో మోర్తాడ్ ముసలమ్మ చెరువును రెండవ రిజర్వాయర్ గా ఏర్పాటు చేశారు. ఇక్కడే నిర్మించిన పంపు హౌస్ నుండి దాదాపు ఎనిమిది గ్రామాల చెరువులకు నీటిని మళ్ళిస్తారు. ఇదిలా వుండగా ఎక్కడికక్కడ నీటి నిలువలు పెంచే కార్యక్రమం అమలు చేస్తున్న తరుణంలో చాలా గొలుసు కట్టు చెరువులు కళ తప్పుతున్నాయి. భూమి ఆక్రమాలు కూడ చెరువుల ఉనికిని దెబ్బ తీస్తున్నాయి. ఉపాధిహామీ పథకంలో ముమ్మరంగ చేపట్టిన పూడిక తొలగింపు కట్ట పెంపుదల ఆధునీకరణ వల్ల ముసలమ్మ చెరువులో నీటి నిలువ సామర్థ్యం కూడా పెరిగింది. అన్ని సౌకర్యాలు కల్పిస్తే ముసలమ్మ చెరువు కట్టను ఆధునికరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తే మంచి పర్యాటక కేంద్రంగా ఏర్పడుతుంది. బతుకమ్మ పండుగ సమయంలో గ్రామస్తులు అంతా ముసలమ్మ చెరువు వద్దే సహ పంక్తి భోజనాలు చేస్తారు. గ్రామస్థులతో పాటు చుట్టూ ప్రక్కల గల గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివస్తారు. చెరువు శివారు నుండి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తారు. దీనికి గ్రామ పంచాయతీ, గ్రామకమిటి, వారు ప్రతి సంవత్సరం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రహర కాస్తుంటారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ముసలమ్మా చెరువు పై ప్రభుత్వం ద్రుష్టి సారించి నిధులు విడుదల చేసి ఆదునికరణ పనులు చేపడితే ముసలమ్మ చెరువు పర్యాటక కేంద్రంగా ఏర్పడుతుందని ఈ ప్రాంత ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నాను.

## రేపు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

**సూర్య రెంజల్**



గ్రామ దేవత అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని రేపు 20/11 /2024 (బుధవారం) నాడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. రెంజల్ మండల కేంద్రంలోని గ్రామదేవత అయినటువంటి పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోని మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య యజ్ఞ-హెూమ కార్యక్రమం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీన పెద్దమ్మ తల్లికి బోనాల పండుగను కూడా నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సకాలంలో సర్వేను పూర్తి చేయాలి

**సూర్య రెంజల్**

గ్రామాలలో ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని బోర్గం, కళ్యాపూర్, కూనేపల్లి గ్రామాలలో పర్యటించి సర్వే పనితీరును పరిశీలించారు. గ్రామాలలో సర్వే చేపడుతున్నటువంటి ఎన్యుమారేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క పూర్తి వివరాలను తీసుకొని సర్వే కాలాలలో నమోదు చేయాలన్నారు. ఒక చోట కూర్చొని మరొకరి వివరాలను తీసుకోని నమోదు చేయకుండా, ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ రఫీ హైమద్, పంచాయతీ కార్యదర్శులు శివకృష్ణ, నవీన్, రాణి, మాజీ ఉప సర్పంచ్ ఫిరోజ్, సిబ్బంది ఉన్నారు.



## పనిచేసే వారికి గుర్తించి పదవులు ఇవ్వాలి

### - మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ హకీమ్

**సూర్య, కోటగిరి,**



పనిచేసే వారికి గుర్తించి పదవులు ఇచ్చినట్లయితే ఆ పదవులకు న్యాయం జరుగుతుందని మాజీ కో ఆప్షన్ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ హకీమ్ అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెల్ల రవికుమార్ ను ఘనంగా సత్కరించారు తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెల్ల రవికుమార్ ను నియమించినందుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా ఉన్న ఆయన అందించిన సేవలను కొనియాడారు ఉపాధ్యాయునిగా పాఠశాల నిర్వాహకునిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని సీనియర్ జర్నలిస్టుగా 25 సంవత్సరాల పాటు సమాజ సేవలో కొనసాగారని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కథనాలు రాసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. పనిచేసే వారికి ఏ రంగంలో అయినా పదవులు లభిస్తే వాటికి న్యాయం జరుగుతుంది అన్నారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థ అధిపతికి రాష్ట్రస్థాయి పదవి లభించడం అభినందనీయమన్నారు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అర్షద్ సో హెల్ సమీర్ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల నిర్వహణ కోసం ఆర్థిక సహాయం అందజేత

**సూర్య రెంజల్**



మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మృతి చెందడంతో ఆమె అంత్యక్రియల నిర్వహణ కొరకు మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం గ్రామానికి చెందిన వాసవి లక్ష్మీబాయి అని మహిళా మృతి చెందడంతో కుటుంబానికి పెద్దదిక్కు లేకపోవడంతో ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకుడు రఘుపతి లక్ష్మణ్ కు గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం పెద్దలు సమాచారాన్ని అందించడంతో స్పందించి 8000(ఎనిమిది)వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మీకోసం మేము సేవా సంస్థ సభ్యులు సంతోష్, మోహన్, గ్రామ పద్మశాలి సంఘం పెద్దలు తదితరులు ఉన్నారు.

## నిబంధనలకు నీళ్లు...

(మొదటి పేజి తరువాయి)

లేదు. ఈ విషయమై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొరం తవ్వకాలు చేపట్టిన స్థలంలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి భయంకరమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. భారీ వర్షాలతో ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి సముద్రాలను తలపిస్తున్నాయి. గతంలో మొరం తవ్వకాలతో ఏర్పడిన పెద్ద గుంతల్లో ప్రమాదవశాత్తు పడిపోయిన వ్యక్తులు మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. కాగా గత ప్రభుత్వ హాయంలో అక్రమ మొరం తవ్వకాలతో పాటు అనుమతి లేకుండా ఇసుక రవాణా సైతం కొనసాగినప్పటికీ ప్రశ్నించే సాహసం ఎవరు చేయలేకపోయారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమ వ్యాపారాలు పెద్ద ఎత్తున జరిగిన సందర్భాలు ఉన్నాయి. మరి కొన్ని సందర్భాల్లో నివారించాల్సిన అధికారుల కనుసన్నల్లోనే అక్రమ వ్యాపారం కొనసాగడం గమనార్హం. కాగా మైనింగ్, పోలీస్, రెవెన్యూ, మోటార్ వెహికల్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అక్రమ మొరం రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలీస్ అదుపులో ఉన్న వ్యక్తులు అమాయకుల, హంతకుల?

(మొదటి పేజి తరువాయి)

శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపి తనిఖీలు చేశారు.గోమాతను మట్టు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని బజరంగ్ దళ్ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.దీంతో లింగంపేట్ పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. పోల్కంపేట్ గ్రామానికి చెందిన అనుమానితులైన బొల్లారం అంజనేయులు,తలారి సంగయ్య,కర్రె భూమేష్,కర్రె చింటూ,ముద్దెర బోయిన కుమార్, కీసరి రవి,మరికిరి లింగం లను విచారిస్తున్నారని సమాచారం ఆవు యజమాని ఇప్పుడు నా ఆవును వ్యక్తులు చంపలేదు రక్తపింజర పాము కాటు వేయడంతోనే ఆవు మృతి చెందిందని అంటున్నట్టు తెలుస్తుంది. అసలు పోల్కంపేట్ లో ఏమైంది? ఆవు ఎలా మృతి చెందింది మానవ మృగాలు చంపాయ,రక్త పింజర కాటు వేయడంతో ఆవు మృతి చెందిందా అనే కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. ఆవును చంపిన వ్యక్తులు బయటకు వస్తారా!పాము చంపిందని తేలుస్తారా వేచి చూడాల్సిందని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ పోస్టుమార్టం రిపోర్టులో అవును చంపింది పాము కాటా,మానవ మృగమా అని తేలనుందని ప్రజలు అంటున్నారు.పోలీస్ విచారణలో ఉన్న వ్యక్తులు కాదని మరికొందరు వేరే వ్యక్తులు ఉన్నట్లు సమాచారం.

## నిజాంసాగర్ లో చేప పిల్లల విడుదల

**సూర్య, కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు అనుసంధానంగా ఉన్న చేప పిల్లల విత్తనోత్పత్తి కేంద్రానికి పూర్వవైభవం తీసుకువస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు సోమవారం నిజాంసాగర్ ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మచ్చ కార్మికుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ ముందుం టానని ఆయన పేర్కొన్నారు. మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం ప్రభుత్వం రాయితీపై చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగం గా ఈరోజు నిజాంసాగర్ ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రవ ాన్ని కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టులో ఈ సంవత్సరం 24 లక్షల చేప పిల్లల విడుదల చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బొచ్చ రోహు కట్ల జాతులకు చెందిన చేప పిల్లలను ఈరోజు విడుదల చేశామని కార్మికులు చేప పిల్లలను వేటాడిన తర్వాత దళారులను ఆశ్రయించకుండా మద్దతు ధర వచ్చేలా విక్రయించుకోవాలని వారికి సూచించారు. కార్యక్ర మంలో మత్స్య పారిశ్రామిక తెలంగాణ కోపరేటివ్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికు మార్ జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఎప్డిఓ డోలి సింగ్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకాష్ నాయకులు బాల సాయిలు గంగి రమేష్ రామకృష్ణ లక్ష్మయ్య ప్రవీణ్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిజాంసాగర్ మండల మచ్చ పారిశ్రామిక సంఘం సభ్యులు బోయి రాములు తదితరులు ఉన్నారు



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

సూర్య రెంజల్

నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని నీలా, సాటాపూర్, రెంజల్ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు సుమారు రెండు లక్షల 67 వేల రూపాయలను చెక్కులను అందజేశారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలోని ప్రతి ఒక్కరికి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో ప్రతి సంక్షేమ పథకం ప్రజల కోసమే ప్రవేశపెట్టి వారికి ఆర్థికంగా చేయూత అందించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డైరెక్టర్ కుర్మే శ్రీను, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు సాయిబాబా గౌడ్, సాయిరెడ్డి, జావిదోద్దిన్,రాములు, ధనుంజయ్, ఇంద్రారెడ్డి, బాబన్న, పోచయ్య,హన్మ%శీ%డ్లు, సాయ గౌడ్,వెంకట్, సమీ, అనిల్, షబ్బీర్, సల్మాన్, అబ్బయ్య, సాయిలు, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## మహిళ శక్తి కార్యక్రమ పై ప్రత్యేక సమావేశం

సూర్య రెంజల్

ఈనెల 29వ తేదీన నిర్వహించే మహిళా శక్తి కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు ఐకెపి ఎపిఎం చిన్నయ్య తెలిపారు. రెంజల్ మండల కేంద్రంలోని మహిళా సమైక్య సంఘం సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాధవి అధ్యక్షతన మండలంలోని ఆయా గ్రామాల మండల అధ్యక్షురాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 29 వరకు మహిళా శక్తి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో గ్రామాలలో ఉన్న 60 సంవత్సరాలకు లోపు ఉన్న మహిళను మహిళా సంఘంలో సభ్యురాలుగా నమోదు చేయాలన్నారు. ఎంటర్ప్రైజ్, బ్యాంకు లింకేజీ, బ్యాక్ యాడ్ పౌల్ట్రీ, మిల్క్ యానిమల్స్, మదర్ యూనిట్ మహిళ శక్తి వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 29 లోపు 100% పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కోశాధికారి స్వరూప, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కవిత, ఐకెపి సిసిలు భాస్కర్, శ్యామల, సునీత ,రాజయ్య, కృష్ణ, శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, మహిళా సమైక్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.



## డ్వాక్రా గ్రూపు సభ్యులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏపిఎం గంగాధర్ యాదవ్..

సూర్య ,బీర్కూరు

మండల కేంద్రంలోని ద్వాక్రా సంఘం భవనంలో సోమవారం రోజు మండల సమైక్య ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాలలో పలు తీర్మానాలపై చర్చించారు. సంఘాలలో చేరని మహిళలను ద్వాక్రా సంఘాలలో చేర్పించే విధంగా, అలాగే వడ్డీ లేని రుణాలు మరియు ద్వాక్రా బజార్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ కమిటీలు, బీమా పథకాలను తదితర అంశాలపై ఏపీఎం గంగాధర్ యాదవ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ద్వాక్రా గ్రూపు సంఘ సభ్యులుపాల్గొన్నారు.



## మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశం

సూర్య రాజంపేట

రాజంపేట మండల సమాఖ్యలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈ సంవత్సర కాలం కాలంలో సాధించిన ప్రగతిని ప్రభుత్వ ప్రత్యేకంగా 14 అంశాలను చర్చించడం జరిగింది. బ్యాంకు లింకేజ్ ,కొత్త సంఘాల సభ్యుల ఏర్పాటు, స్టిచింగ్ సెంటర్లు, పెరటి కోళ్ల పెంపకం, సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్ గురించి మాట్లాడడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెస్ అధ్యక్షురాలు సుతారి లక్ష్మి. ఏ పీఎం సాయిలు. అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది..



## సి సి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్

సూర్య ఎల్లారెడ్డి,

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ,సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడి రవిందర్, గ్రామ అధ్యక్షుడు సర్పిలు, నాయకులు శ్రీను, గంగారం, శ్రీనివాస్ గౌడ్, సాయి బాబా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డి పేటలో 80 శాతం సమగ్ర సర్వే పూర్తి.

సూర్య , నాగిరెడ్డిపేట్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నాగిరెడ్డి పేట్ మండలంలో సోమవారం సాయంత్రం వరకు 80 శాతం పూర్తయ్యిందని ఎంపీడీవో ప్రభాకర్ చారీ తెలిపారు. ఆయన సోమవారం నాడు మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో మొత్తం 10,076 కుటుంబాలుండగా అందులో ఇప్పటి వరకు 80 శాతం సర్వే పూర్తయినట్లు ఆయన తెలిపారు. మండలంలో 78 ఎన్యూమరేటర్ బ్లాక్ లలో 67 మంది ఎన్యూమరేటర్ల ద్వారా సమగ్ర ఇంటింటి సర్వే ను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనజ , తదితరులు పాల్గొన్నారు.



## ఎండు గంజాయి కాల్చివేత

సూర్య,భీమ్‌గల్

భీమ్‌గల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 8 కేసులలో పట్టుబడిన 102.5కేజీ గంజాయి,ఒక కేజీ డైజోపామ్, అర కేజీ అల్ప్రా జలంనీ డిస్ట్రాయ్ చేసినట్లు భీమ్‌గల్ ఎస్.ఎచ్.ఓ వేణుమాధవరావు పత్రిక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కే. మల్లారెడ్డి పర్యవేక్షణలో జక్రాన్ పల్లి మండలం పడ్కల్ గ్రామంలో శ్రీ మెడికేర్ సర్వీసెస్ లో డెస్ట్రాయ్ చెయ్యడం జరిగిందని తెలిపారు.



## మాల్తుమ్మెద లో నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ ప్రారంభం.

సూర్య , నాగిరెడ్డి పేట్

నాగిరెడ్డి పేట్ మండలం లోని మాల్తుమ్మెద గ్రామం లో నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ ను సోమవారం ఐకేపీ ఏపీఎం జగదీష్ కుమార్ సిబ్బందితో, గ్రామ సంఘం మహిళలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మాల్తుమ్మెద గ్రామానికి చెందిన చాకలి లావణ్య కు ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా 1 లక్షా 50 వేల రూపాయల బ్యాంక్ లోన్ తో చేపట్టిన నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ మంజూరైందన్నారు. ఈ నాటు కోళ్ల పెంపకం మదర్ యూనిట్ లో నిర్వాహకులు నాటు కోడి పిల్లలను తెచ్చి పెరట్లలో నాటు కోళ్ళు పెంచే ఆసక్తిగల వారికి విక్రయిస్తారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ యూనిట్ లో 45 రోజుల వయసు గల ఒక్కొక్క కోడి పిల్ల ధరను వాటి బరువు ఆధారంగా 120 రూపాయల నుండి 130 రూపాయలు గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల మహిళలు తమ పెరట్లలో నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టి అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జగదీష్ కుమార్ , సీసీ దత్తు, చాకలి లావణ్య, గ్రామ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

### - కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత

సూర్య ఎల్లారెడ్డి

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ దంపతులు కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో లోవేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు చింతల శంకర్ సూర్య మేజర్ న్యూస్ తో చర వాణి లో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లోని రామారెడ్డి మండలం లోని బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధి లో మదన్ మోహన్ కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించామని తెలిపారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అక్కడి కి వచ్చిన భక్తులకు అందజేశారు ఆలయ పరిసరాలను పరిశీలించి ఆలయ ప్రాముఖ్యత గురించి ఆలయ ప్రధాన అర్చకుల ను అడిగి తెలుసుకున్నారు. అతి పురాతనమైన దేవాలయం మద్ది కుంట బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం అని పురాతన చరిత్ర కలిగి ఉందని. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, అలాగే ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు మంత్రి పదవి దక్కాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకర్ పంతులు, గణేష్ పంతులు, బాలు పంతులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్,

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వేను సోమవారం పురపాలక చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు ,10 వ వార్డులో ఎన్యూ మారేటర్ నమోదు చేస్తున్న సర్వే వివరాలను పరిశీలించారు. తప్పులకు ఆస్కారం లేకుండా వివరాలను నమోదు చేయాలని ఎన్యు మారెటర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, నాయకులు సంఘం పోచయ్య, ఎన్యూమరేటర్ మౌనిక ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## లారీ బోల్తా మహిళకు తీవ్ర గాయాలు

సూర్య కామారెడ్డి/ లింగంపేట్

కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలోని మూలమలుపు వద్ద ధాన్యం లారీ బోల్తా పడడంతో మహిళకు తీవ్ర గాయాలైనట్లు ఏఎస్ఐ ప్రకాష్ నాయక్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం లింగంపేట్ సహకార సంఘం నుండి ధాన్యం బస్తాలను తీసుకొని బాన్సువాడ డివిజన్ పరిధిలోని దుర్కి గ్రామానికి వెళ్తున్న ధాన్యం బస్తాల లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో కొనుగోలు కేంద్రం నుండి బయలుదేరిన లారీ పెద్దవాగు సమీపంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి గుంతలో బోల్తా పడినట్లు తెలిపారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన మిద్దె మౌనిక కుమార్తెతో కలిసి రహదారి పక్కన నిలబడిన సమయంలో ధాన్యం బస్తాలు మీద పడినట్లు తెలిపారు. మౌనిక కూతుర్ని రక్షించే క్రమంలో పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో కూతుర్ని విసిరివేయడంతోకూతురికి ఎలాంటి గాయాలు కాకుండా ప్రమా దం నుండి బయటపడింది లారీలో గల ధాన్యం బస్తాలు మౌనికపై పడడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మౌనికను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సహకార సంఘం సీఈఓ పెంటయ్య సందర్శించారు. కేసు నమోదు చేసి విచారణ చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.



## నేడు ప్రజాపాలన విజయోత్సవాలు జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్వాన్

సూర్య కామారెడ్డి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు - 2024 కార్యక్రమాన్ని మంగళవారం (19-11-2024) స్థానిక కళాభారతి ఆడిటోరియం లో మధ్యాహ్నం 3 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై విస్తృత ప్రచార కార్యక్రమాలలో భాగంగా రేపు (తేది 19-11-2024) అనగా మంగళవారం రోజున స్థానిక కళాభారతి ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 గంటల నుండి హైదరాబాద్ నుండి వస్తున్న అంతడుపుల నాగరాజు బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

